

పెన్షన్ మంజూరు పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే -సునీత లక్ష్మారెడ్డి

నవంబర్ 16 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

నర్సాపూర్ ఎమ్మెల్యే వాటికి సునీత లక్ష్మారెడ్డి చేతుల మీదుగా తుక్కాపూర్ గ్రామానికి సంబంధించిన వితంతు,వికలాంగుల, చేయూత ,పింఛన్, పత్రాలను అందించడం జరిగింది..

వివరాలు 2లో



మంగళవారం 17 నవంబర్ 2026 www. praja jyothi news.com పేజీలు:11



అర్హులైన పేదలందరికీ చేయూత పింఛన్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన

- ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమేప్రభుత్వలక్ష్యం

- కార్మిక ఉపాధి ,గనుల భూగర్భ,మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి



నవంబర్16 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

నర్సాపూర్ నియోజకవర్గంలో 3775 మంది లబ్ధిదారులకు రూ.88,14, 400 లక్షల పింఛన్లు పంపిణీ సోమవారం నర్సాపూర్ పట్టణం లోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో చేయుత పెన్షన్ లబ్ధిదారులకు పింఛన్ పత్రాలు పంపిణీ చేసిన మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి, పాల్గొన్న నర్సాపూర్ ఎమ్మెల్యే, సునీత లక్ష్మారెడ్డి, అదనపు కలెక్టర్ నగేష్ లుఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ..పేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి అన్నారు. ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తోందని పేర్కొన్నారు.

వివరాలు 2లో

ఆపదలో అండగా పోలీస్ శాఖ..

గుండెపోటుతో మరణించిన హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి రూ.లక్ష కర్పస్ ఫండ్ చెక్కు అందజేత

- జిల్లా ఎస్ పి శ్రీనివాసరావు

నవంబర్ 16 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

హవేలీ ఘన్పూర్ పోలీస్ స్టేషన్లోవిధులునిర్వహిస్తున్న సమయంలోగుండెపోటుతో మరణించిన హెడ్ కానిస్టేబుల్ ఎస్. రమేష్ సతీమణి స్వరూపకు రూ.1,00,000 (ఒక లక్ష రూపాయలు) కర్పస్ ఫండ్ చెక్కును మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు అందజేశారు.ఈసందర్భంగా ఎస్పీ వారి కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకుని, కుటుంబ సభ్యులకు ధైర్యంచెప్పారు.ఎస్పీ మాట్లాడుతూ.. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీస్ సిబ్బంది కుటుంబాలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, వారి సంక్షేమానికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలోఇన్స్పెక్టర్లు జార్జ్, సందీప్ రెడ్డి,శైలేందర్, సూపరింటెండెంట్ అనురాధ తదితరులు పాల్గొన్నారు.



పిల్లల మాటకు విలువ ఇద్దాం.. వారి అభిప్రాయాలను గౌరవిద్దాం

- నా రోజు.. నా హక్కులు.. నా భవిష్యత్ - బాలల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక వేదికగా పిల్లల ప్రజావాణి- ప్రజావాణి నిర్వహణ, సమస్యల పరిష్కార విధానాన్ని విద్యార్థులకు వివరించిన జిల్లా అదనపు కలెక్టర్

- జిల్లావ్యాప్తంగా పిల్లల ప్రజావాణికి 06 దరఖాస్తులు- జిల్లా అదనపు కలెక్టర్ నగేష్



నవంబర్ 16 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

బాలల హక్కుల పరిరక్షణ, పిల్లల సమస్యల పరిష్కారంతో పాటు వారి అభిప్రాయాలకు ప్రాధాన్యత కల్పించాలనే లక్ష్యంతో జిల్లాలో ప్రత్యేకంగా పిల్లల ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.సోమవారం జిల్లా సమీకృత కలెక్టరేట్లో బాలల దినోత్సవం, బాలల హక్కుల వారోత్సవాలను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశాల మేరకు మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో యూనిసెఫ్ భాగస్వామ్యంతో "నా రోజు.. నా హక్కులు.. నా భవిష్యత్" అనే నినాదంతో నిర్వహించిన పిల్లల ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ విద్యార్థుల నుంచి దరఖాస్తులనుస్వీకరించారు.

వివరాలు 2లో

విందు భోజనం రెస్టారెంట్‌లో నిర్వహించిన శ్రీ.మహాలక్ష్మి పూజలో పాల్గొన్న – మాజీ మంత్రివర్యులు జహీరాబాద్ ఇంచార్జ్ డా॥ఎ.చంద్రశేఖర్

జహీరాబాద్, నవంబర్ 16(ప్రజా జ్యోతి న్యూస్)





జహీరాబాద్ పట్టణ సమీపంలో గల బైపాస్ రోడ్డులోని విందు భోజనం రెస్టారెంట్ లో ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వ హించిన శ్రీ మహాలక్ష్మీ పూజ కార్యక్రమానికి మాజీ మంత్రివర్యులు డా॥ఎ. చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. రెస్టారెంట్ యాజమాన్యం మైపాల్ రెడ్డి ఆహ్వానం మేరకు విచ్చేసిన ఆయనకు నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ?అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశిస్సులు పొందారు. ఈ లక్ష్మి పూజ కార్యక్రమంలో మాట్లాడుతూ. ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, ప్రతి ఇంటా సుఖ సంతోషాలు, ఆయురా రోగ్యాలు, అష్టైశ్వర్యా లు వెల్లివిరియాలని మనస్ఫూర్తి గా కోరు కుంటున్నాను అని అన్నారు. ప్రతి కుటుంబం ఆనందంగా, ఐకమత్యంతో, సిరిసంపదలతో వర్ధిల్లాలని, చెడు తొలగి మంచి జరగాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. కార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు నరేష్ గౌడ్, మాజీ పట్టణ అధ్యక్షులు కండే.నర్సింలు, మాజీ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ మహేష్ కుమార్, కాంగ్రెస్ నాయకులు ముల్తానీ, తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలందరికీ చేయూత పింఛన్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

మొదటిపేజీ తరువాయి





ఈ సందర్భంగా నర్సాపూర్ నియోజకవర్గ పరిధిలోని చిలిపిచేడ్ మండలంలో364 మందికి రూ.87,18,24, కౌడిపల్లి మండలంలో 598 మందికి రూ.13,91,568 చొప్పున, కుల్చారం మండలం 548 13,027,68 మంది మాసాయిపేట మండలం 263 మంది లబ్ధిదారులకు రూ.600208 , నర్సాపూర్ 555 రూ 1276880,, నర్సాపూర్ మున్సిపాలిటీ -244 లబ్ధిదారులకు రూ.597904, శివంపేట మండలం 720 మంది లబ్ధిదారులకు రూ.1667520 , వెల్దుర్తి మండలం 483 మంది లబ్ధిదారులకు రూ.1105728 విలువైన పింఛన్లు మంజూరయ్యాయన్నారు.వీరిలో కల్లుగీత కార్మికులు 128 మంది, దివ్యాంగులు602 మంది, వితంతువులు 2635 మంది, ఒంటరి మహిళలు 366 మంది ఉన్నారన్నారు.ప్రభుత్వం అందిస్తున్న చేయూత పింఛన్లు నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భరోసాగా నిలుస్తున్నాయని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం బెస్మెంట్ లెవల్ నిర్మాణం ఐతే ఇందిరమ్మ డబ్బులు విడతలు వారిగా లబ్ధిదారుకు బిల్లులు చెల్లించడం జరుగుతుందన్నారు..కాని, నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుటకు ముందుగా బ్యాంకులు రుణాలు ఇచ్చేందుకు ముందుకు రావడం అభినందనీయం అన్నారు. ప్రజా ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు వివరించారు.నర్సాపూర్ శాసనసభ్యులు సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. వివిధ కార్పొరేషన్ల ద్వారా కార్లు, ట్రాక్టర్లు పొందిన వారికి కూడా పెన్షన్లు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి వో శ్రీనివాస్ రావు, ఆర్డీవో రామకృష్ణ, జిల్లా గ్రంధాలయ చైర్ పర్సన్ సుహాసిని రెడ్డి,మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మీ రాజు యాదవ్, ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు .

పెన్షన్ మంజూరు పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే

మొదటిపేజీ తరువాయి

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దొడ్ల ఆంజనేయులు,ఉప సర్పంచ్ ఆరే రవీందర్. సెక్రెటరీ ప్రశాంత్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మల్లయ్య.. తదితరులు పాల్గొన్నారు..



పిల్లల మాటకు విలువ ఇద్దాం.. వారి అభిప్రాయాలను గౌరవిద్దాం

మొదటిపేజీ తరువాయి



ఈ సందర్భంగా వివిధ పాఠశాలల నుంచి విద్యార్థులను ఆహ్వానించి, ప్రజావాణి కార్యక్రమం నిర్వహించే విధానాన్ని ప్రత్యక్షంగా చూపించారు. జిల్లా కలెక్టర్ విద్యార్థులతో నేరుగా మాట్లాడి, వారు చదువుతున్న పాఠశాలల్లో, నివసిస్తున్న ప్రాంతాల్లో ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల అభిప్రాయాలను శ్రద్ధగా విని, వారు సమర్పించిన వినతిపత్రాలను పరిశీలించారు.అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడుతూ,,ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం జిల్లా, మండల స్థాయిల్లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరణ, సమస్యల పరిష్కార విధానం, వివిధ శాఖల అధికారులు నిర్వర్తించే బాధ్యతలను విద్యార్థులకు స్వయంగా వివరించారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ వో అంబాదాస్ రాజేశ్వర్, ఏవో యూనస్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కొల్చారం మండల టిపిటిఎఫ్ అధ్యక్షులుగా – పీర్ సింగ్ ఎన్నిక



నవంబర్ 16 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :



సోమవారం కొల్చారం మండలం ఉన్నత పాఠశాల టి పి టి ఎఫ్ మండల శాఖ నూతన కమిటీని రాష్ట్ర కమిటీ కౌన్సిలర్ వి సంగయ్య, ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించి నూతన మండల టి పి టి ఎఫ్ శాఖను ఎన్నుకోవడం జరిగింది. లిమండల నూతన టి పి టి ఎఫ్ కమిటీ ఏకగ్రీవంలిమండల అధ్యక్షులుగా ఎల్ పీర్ సింగ్, ప్రధాన కార్యదర్శిగా ఉపాధ్యక్షులుగా యాదగిరి సీతారాం తండా (ప్రాథమిక పాఠశాల), ఉపాధ్యక్షులుగా బి జీవరత్నం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు (పోతంశెట్టిపల్లి) కమల యుపిఎస్ కిష్టాపూర్, రత్నయ్య యుపిఎస్ కిష్టాపూర్, కార్యదర్శులుగాయాదగిరి యుపిఎస్ రాంపూర్, రాజు ఉన్నత పాఠశాల కొల్చారం, సౌమ్య ప్రాథమిక పాఠశాల ఎనిగండ్ల, జిల్లా కౌన్సిలర్ లు గా కే లింగ గౌడ్ యుపిఎస్ పైతర, వి జగదీశ్వర్ జెడ్పిహెచ్ఎస్ వరిగుంతం, వి. వీర్ కుమార్ చారి దేశ్యా తాండ, తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు యాదగిరి, రాష్ట్ర కౌన్సిలర్ సంఘయ్యలు మాట్లాడుతూ.. ప్రభుత్వం వెంటనే ఇచ్చి పి ఆర్ సి ని వెంటనే ప్రకటించాలని,పెండింగ్ బకాయిలు నెలవారీగా విడుదల చేస్తూ పెండింగ్ బకాయిలు వెంటనే మంజూరు చేయాలని, స్కావెంజర్ల వేతనాలను వెంటనే మంజూరు చేయాలని, జీవో 25 ను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.



ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేయొద్దు

- ఫిర్యాదుల విచారణలో పారదర్శకత,జవాబుదారీతనం పాటించాలి

- బాధితులకు సత్వర న్యాయం అందించాలి- మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు,

నవంబర్ 16 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి:

ప్రజావాణిలో వచ్చే ప్రతి ఫిర్యాదును ప్రాధాన్యతతో పరిశీలించి, నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధితులకు న్యాయం అందించాలని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు పోలీసు అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఎస్పీ ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా భూ వివాదాలు, కుటుంబ సమస్యలు, ఆర్థిక మోసాలు, వేధింపులకు సంబంధించిన ఫిర్యాదులను పరిశీలించారు. ఆయా సమస్యలపై సమగ్ర విచారణ చేపట్టి, చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఫిర్యాదుల పరిష్కారంలో ఏలాంటిజాప్యంచేయకుండా విచారణ పురోగతిని బాధితులకు ఎప్పటికప్పుడు తెలియజేయాలని స్పష్టం చేశారు.ప్రజలకు నాణ్యమైన పోలీసు సేవలు అందించడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని ఎస్పీ సూచించారు. ప్రతి ఫిర్యాదును బాధ్యతగా స్వీకరిస్తూ, పారదర్శకత, జవాబుదారీతనంతో వ్యవహరించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు.

వర్క్ అడ్జస్ట్మెంట్ ఉత్తర్వులు రద్దు చేయాలి..

కొల్చారం, నవంబర్ 16(ప్రజా జ్యోతి)



ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన వసతులు, ఉత్తమమైన బోధన ఉంటుందని, బడిబాట కార్యక్రమం పేరిట ఉపాధ్యాయులు ఇంటింటా తిరిగి విద్యార్థులను ప్రభుత్వ బడులలో చేర్పించాలని అవగాహన కార్యక్రమాలు చేపట్టగా, వారిపై నమ్మకంతో తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడులకు పంపిస్తే వర్క్ అడ్జస్ట్మెంట్, డిప్యూటేషన్ పేరుతో ఉపాధ్యాయులను ఇతర పాఠశాలలకు మండలాలకు, పంపుతూ విద్యార్థుల జీవితాలతో అధికారులు ఆడుకుంటున్నారని విద్యార్థుల తల్లిదండ్రుల ఆరోపించారు. మండల కేంద్రంలో కొల్చారంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పలువురు ఉపాధ్యాయులను వర్క్ అడ్జస్ట్మెంట్ పేరు కింద ఇతర ప్రాంతాలకు బదిలీ చేయడంపై తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం ప్రజావాణిలో వర్క్ అడ్జస్ట్మెంట్ పై మెమొరండం సమర్పించారు. వెంటనే వర్క్ అడ్జస్ట్మెంట్ ఉత్తర్వులను నిలిపివేయాలని వారు కోరారు.ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన వసతులు, ఉత్తమమైన బోధన ఉంటుందని, బడిబాట కార్యక్రమం పేరిట ఉపాధ్యాయులు ఇంటింటా తిరిగి విద్యార్థులను ప్రభుత్వ బడులలో చేర్పించాలని అవగాహన కార్యక్రమాలు చేపట్టగా, వారిపై నమ్మకంతో తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడులకు పంపిస్తే వర్క్ అడ్జస్ట్మెంట్, డిప్యూటేషన్ పేరుతో ఉపాధ్యాయులను ఇతర పాఠశాలలకు మండలాలకు, పంపుతూ విద్యార్థుల జీవితాలతో అధికారులు ఆడుకుంటున్నారని విద్యార్థుల తల్లిదండ్రుల ఆరోపించారు. మండల కేంద్రంలో కొల్చారంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పలువురు ఉపాధ్యాయులను వర్క్ అడ్జస్ట్మెంట్ పేరు కింద ఇతర ప్రాంతాలకు బదిలీ చేయడంపై తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం ప్రజావాణిలో వర్క్ అడ్జస్ట్మెంట్ పై మెమొరండం సమర్పించారు. వెంటనే వర్క్ అడ్జస్ట్మెంట్ ఉత్తర్వులను నిలిపివేయాలని వారు కోరారు.

ఆశా వర్కర్లకు ఫిక్స్ డు వేతనం 18,000 పిఎఫ్ ఈఎస్ఐ అమలుచేయాలి

- అదనపు కలెక్టర్ నగేష్ కు

- యూనియన్ల నాయకుల ఆధ్వర్యంలోసమ్మె నోటీసు అందజేత

నవంబర్ 16 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

ఆశా వర్కర్ల కు ఫిక్స్ వేతనం రూ.,18,000/ లు ఇవ్వాలని, పీ ఎఫ్, ఈ.ఎస్.ఐ అమలు చేయాలని,ప్రమాద భీమా 50 లక్షలు కల్పించాలని సీఐటీయు, బీఆర్టీయు యూనియన్ల ఆధ్వర్యం లో ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మెదక్ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి అదనపు కలెక్టర్ నగేష్ కు సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సిఐటీయు జిల్లా కార్యదర్శి ఏ మల్లేశం కోశాధికారి కే నర్సమ్మ, బిఆర్టీయు జిల్లా అధ్యక్షులు జూబెద్ ,ఆశ వర్కర్ల యూనియన్ జిల్లా జిల్లా అధ్యక్షులు శ్యామల ,సమత మాట్లాడుతూ ఆశా వర్కర్లు 20 సంవత్సరాలుగా పని చేస్తున్నప్పటికీ ప్రభుత్వం ఇప్పటివరకు ఫిక్స్ వేతనం నిర్ణయించ కుండా పారితోషికాలు మాత్రమే ప్రభుత్వం చెల్లిస్తున్నట్లుగా వారు అన్నారు. ఎంత పని చేసినప్పటికీ ఒకవేళ చనిపోతే కనీసం మత్తికర్చులు కూడా ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు.2023 సంవత్సరంలో ఆశా వర్కర్లు తమ సమస్యల పై సమ్మె చేస్తున్నప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆశా వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామని,ఆశలకు ఫిక్స్ వేతనం రూ



,,18,000/ లు నిర్ణయించి అమలు చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని 2 సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.రెండవ పి అర్ సి అమలు చేయాలని, ఇన్సూరెన్సు రూ.,50లక్షలు కల్పించాలని,ప్రమాదభీమ సౌకర్యం కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ 5/ లక్షలు ఇవ్వాలని , జీతం లో సగం పెన్షన్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.ఇప్పటి కైన ప్రభుత్వం



వెంటనే స్పందించి ఆశా వర్కర్ల సమస్యల సాధన కమిటీ నాయకత్వం తో చర్చించి ఆశా డిమాండ్ల పరిష్కరించాలని , లేకపోతే 2026బి డిసెంబర్ 15వ తేదీ నుండి రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మె కొనసాగుతుందని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆశ యూనియన్ జిల్లా కార్యదర్శి జిల్లా నాయకులు రాణి, పెంటమ్మ,స్వప్న, సుజాత, సావిత్రి,దేవమ్మ, లక్ష్మి,కవిత,మంజుల ,పుష్ప, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రోహిత్ రావు చేతుల మీదుగా చేయూత పెన్షన్ల పంపిణీ

- పట్టణ అధ్యక్షులు గంగాధర్

నవంబర్ 16 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

నేడు మధ్యాహ్నం 3-00 గంటలకు ప్రజా పాలనలో పట్టణానికి 32 వార్డుల్లో నూతనంగా మంజూరైన " చేయూత పెన్షన్లను " మెదక్ పట్టణంలోని " సాయి బాలాజీ గార్డెన్ లో మెదక్ డాక్టర్ మైనంపల్లి రోహిత్‌రావు చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేస్తారు. కావున మున్సిపల్ చైర్ పర్సన్ ,వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, మాజీ చైర్మన్లు మాజీ వైస్ చైర్మన్ లు ,మాజీ కౌన్సిలర్ లు,కోప్షన్ సభ్యులు, యువజన, మహిళా అన్ని రకాల అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రతి ఒక్కరూ హాజరు కాగలరని మెదక్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మందుగుల గంగాధర్ తెలిపారు.



గంగా జమునా తెహజీబ్ -- వసీం టీమ్.....

- మానవత్వమే మతం.. సేవే లక్ష్యం....

- పేదల జీవితాల్లో వెలుగులు నింపుతూ..

అనాథలకు గౌరవప్రదమైన వీడ్కోలు....

కొల్చారం, నవంబర్ 16(ప్రజా జ్యోతి)

కులమతాలకు అతీతంగా మానవత్వమే పరమ ధర్మంగా భావిస్తూ సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న గంగా జమునా తెహజీబ్ వసీం టీమ్ సామాజిక సేవా కార్యక్రమాలు ప్రశంసనీయంగా నిలుస్తున్నాయి. ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తూ, పేద కుటుంబాలకు చేయూతనిస్తూ, అనాథలకు గౌరవప్రదమైన అంత్యక్రియలు నిర్వహిస్తూ తమ సేవా దృక్పథాన్ని చాటుకుంటున్నారు.

- పేదింటి పెళ్లిళ్లకు పెద్దన్నగా.....

ఆర్థిక ఇబ్బందులతో వివాహాలు చేసుకోలేని పేద కుటుంబాలకు అండగా నిలిచి, ఇప్పటివరకు 37 పేద జంటలకు వివాహాలు జరిపించారు. నిరుపేద కుటుంబాల జీవితాల్లో కొత్త ఆశలు, ఆనందాలు నింపుతూ వారి సేవా ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారు.

- అనాథ మృతదేహాలకు గౌరవప్రదమైన అంతిమ వీడ్కోలు.....

ఆప్తులు లేని అనాథలు, గుర్తుతెలియని మృతదేహాలకు మానవత్వంతో స్పందించి 72 మృతదేహాలకు గౌరవప్రదంగా అంత్యక్రియలు నిర్వహించారు. అంతేకాకుండా మరో 140 మందికి కఫన్--దఫన్ కార్యక్రమాల ద్వారా అంత్యక్రియలకు అవసరమైన సహాయం అందించి మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచారు.

- కులమతాలకు అతీతంగా సేవా ప్రస్థానం.....

కులం, మతం, జాతి అనే భేదాలు లేకుండా అవసరంలో ఉన్న ప్రతి ఒక్కరికీ అండగా నిలవడం.. బాధల్లో ఉన్నవారికి ధైర్యం చెప్పడం ఆపదలో ఉన్న కుటుంబాలకు చేయూతనివ్వడం అనాథలకు గౌరవప్రదమైన వీడ్కోలు అందించడం వసీం టీమ్ ప్రధాన లక్ష్యంగా







కొనసాగుతోంది.స్వార్థం లేని సేవ ప్రతిఫలం ఆశించని సహాయం ప్రతి మనిషిలో మానవత్వాన్ని మేల్కొలిపే ప్రయత్నం ఇదే గంగా జమునా తెహజీబ్ వసీం టీమ్ సేవా ప్రస్థానం.

- మానవత్వమే మా మతం.. సేవే మా లక్ష్యం.....

సమాజంలో ప్రేమ, సోదరభావం, మానవత్వం వెల్లివిరియాలనే ఆశయంతో సాగుతున్న ఈ సేవా కార్యక్రమాలకు పలువురు అభినందనలు తెలియజేస్తున్నారు.

కుటుంబ సమేతంగా తిరుమల శ్రీవారిని దర్శించుకున్న

మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్....

కొల్చారం, నవంబర్ 16(ప్రజా జ్యోతి)

చేగుంట మండలం చందాయిపేట గ్రామ మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్ కుటుంబ సమేతంగా తిరుమల పుణ్యక్షేత్రాన్ని సందర్శించి కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామివారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన పుష్పయాగం, స్వామివారి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. శ్రీవారి సన్నిధిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్ చందాయిపేట గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నారు. అలాగే చేగుంట మండలం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని, ప్రజలకు మంచి జరగాలని ప్రార్థించినట్లు తెలిపారు. తిరుమలలో ఆధ్యాత్మిక వాతావరణంలో స్వామివారిని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. అనంతరం ఆలయ అర్చకులు బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్‌తో పాటు కుటుంబ సభ్యులకు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనాలు అందించారు. శ్రీవారి దర్శనం అనంతరం కుటుంబ సభ్యులు భక్తిభావంతో స్వామివారి ఆశీస్సులు పొందారు. చందాయిపేట గ్రామ ప్రజల సంక్షేమం, చేగుంట మండల అభివృద్ధి ఆకాంక్షిస్తూ ఆమె చేసిన ప్రార్థనలు ఈ పర్యటనలో ప్రత్యేకతగా నిలిచాయి.



విద్యార్థి దశ నుంచే సామాజిక చైతన్యం పెంపొందించాలి

ఎస్ఆర్ఎం కళాశాలలో ఎంఎస్ఎఫ్ నూతన కమిటీ ఏర్పాటు

విద్యార్థి ఉద్యమ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాలి : మైసగళ్ల భూచేంద్ర మాదిగ

అందోల్, నవంబర్ 16 (ప్రజాజ్యోతి):

విద్యార్థి దశ నుంచే సామాజిక చైతన్యం, రాజ్యాంగ హక్కులపై అవగాహన పెంపొందించుకుంటూ భవిష్యత్ ఉద్యమాలకు యువత నాయకత్వం వహించాలని ఎమ్మార్పీఎస్ మాజీ జిల్లా అధ్యక్షుడు మైసగళ్ల భూచేంద్ర మాదిగ పిలుపునిచ్చారు. మహాజన నేత, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాలు, మార్గదర్శకత్వంలో జోగిపేటలోని ఎస్ఆర్ఎం జూనియర్ కళాశాలలో సోమవారం మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎంఎస్ఎఫ్) నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఎమ్మార్పీఎస్ అందోల్ నియోజకవర్గ ఇన్‌చార్జి పూర్రా సంతోష్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భూచేంద్ర మాదిగ నూతన కమిటీని ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో సాగిన సుదీర్ఘ పోరాట ఫలితంగా ఎస్సీ వర్గీకరణ సాధ్యమైందని, దాని ద్వారా లభించే రిజర్వేషన్ ప్రయోజనాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సామాజిక న్యాయం, మాదిగ జాతి హక్కుల సాధనలో విద్యార్థుల భాగస్వామ్యం కీలకమని పేర్కొన్నారు.త్వరలో నియోజకవర్గంలోని అన్ని కళాశాలల్లో విద్యార్థి విభాగ కమిటీలను పూర్తి చేసుకుంటామని భవిష్యత్తులో జరగబోయే ఎంఆర్పీఎస్ మహాసభలను విజయవంతం చేసేందుకు కృషిచేస్తాం అని నియోజకవర్గ ఇన్చార్జి పుర్రా సంతోష్ అన్నారు. నూతన కమిటీ వివరాలు: అధ్యక్షుడిగా అత్యవ మోక్ష మాదిగ, ఉపాధ్యక్షులుగా తుడుం సంజనా మాదిగ, జుంజురి చిదానంద మాదిగ, ప్రధాన కార్యదర్శిగా దానంపల్లి అక్షయ మాదిగ, కార్యదర్శిగా దానంపల్లి సౌమ్య మాదిగ, అధికార ప్రతినిధిగా జోగ్యాల స్పందన మాదిగ, సహాయ కార్యదర్శిగా తుడుం రుషిత మాదిగలను నియమించారు.ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు, ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ ప్రతినిధులు పాల్గొన్నారు.



ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి - అదనపు కలెక్టర్ నగేష్

నవంబర్16 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

ప్రజావాణి దరఖాస్తులను తక్షణమే పరిశీలించి పరిష్కరించాలని దరఖాస్తులకు శాశ్వత పరిష్కారం చూపాలని అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు.సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ప్రజావాణి దరఖాస్తును స్వీకరించారు. అందులో భూ భారతి 15, ఇందిరమ్మ ఇండ్లు 10, పెన్షన్లు 5,ఇతర 55, మొత్తం 85 దరఖాస్తులు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ వో అంబాదాస్ రాజేశ్వర్, ఎ వో యునాస్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



స్మార్ట్ రేషన్ కార్డులపై మోదీ ఫోటో ఎందుకు లేదు ? - జహీరాబాద్ ఎంపీ శేట్కార్‌కు ఆ మాత్రం తెలియదా ?

- 36వ వార్డు కౌన్సిలర్ అప్పం శ్రవణ్

జహీరాబాద్, నవంబర్ 16(ప్రజా జ్యోతి న్యూస్)

జహీరాబాద్ పట్టణంలో కాంగ్రెస్ ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డులు, చేయూత పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించిన నేపథ్యంలో 36వ వార్డు కౌన్సిలర్ అప్పం శ్రవణ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. స్మార్ట్ రేషన్ కార్డులపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఫోటో కూడా ముద్రించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అప్పం శ్రవణ్ మాట్లాడుతూ.. పేదలకు ప్రతి నెలా 5 కిలోల ఉచిత రేషన్ బియ్యం అందిస్తున్నది కేంద్ర ప్రభుత్వమే కాదా ? అని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న రేషన్ బియ్యం ద్వారా కోట్లాది మంది పేద కుటుంబాలకు ప్రయోజనం కలుగు తున్నప్పుడు స్మార్ట్ రేషన్ కార్డుల పై ప్రధాని నరేంద్ర మోదీ ఫోటో ఎందుకు ముద్రించడం లేదని నిలదీశారు. జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ శేట్కార్‌కు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత రేషన్ బియ్యం గురించి ఆ మాత్రం తెలియదా ? అని ప్రశ్నించారు. రేషన్ కార్డులపై రాష్ట్ర ప్రభుత్వం తో పాటు కేంద్ర ప్రభుత్వానికి కూడా తగిన గుర్తింపు ఇవ్వాలని, ప్రధాని మోదీ ఫోటోను స్మార్ట్ రేషన్ కార్డులపై ముద్రించా లని డిమాండ్ చేశారు.



లబ్ధిదారులకు పెన్షన్ మంజూరు పత్రాలు అందజేసిన సర్పంచ్ - దయాకర్ గౌడ్

నవంబర్ 16 మెదక్ జిల్లా బ్యూరో ప్రజాజ్యోతి :

పోతంశెట్టిపల్లి గ్రామానికి చెందిన 39 మంది చేయుత పెన్షన్ లబ్ధి దారులకి ప్రొసిడింగ్స్ కాపీ అందజేయడం జరిగింది, పోతంశెట్టిపల్లి గ్రామానికి 39 పెన్షన్లు మంజూరు చేసినందుకు తెలంగాణ ప్రభుత్వానికి పోతంశెట్టిపల్లి గ్రామ ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు సర్పంచ్ దయాకర్ గౌడ్ తెలిపారు.పాల్గొన్న మాజీ సర్పంచ్ నాగరాణి నర్సింలు, జిల్లా కాంగ్రెస్‌పార్టీ కార్యదర్శి దుర్గేష్ లబ్ధిదారులు పాల్గొన్నారు.



602 కుటుంబాల్లో సంక్షేమ వెలుగులు.. మంత్రి దామోదర్‌కు కృతజ్ఞతలు

- అర్హులైన పేదలకు చేయూత పింఛన్లు మంజూరు చేయడం అభినందనీయం
- అందోల్ అభివృద్ధి, సంక్షేమానికి మంత్రి పెద్దపీట వేస్తున్నారు: కాంగ్రెస్ సీనియర్ నాయకులు పద్మనాభరెడ్డి, అశోక్

అందోల్, నవంబర్ 16 (ప్రజాజ్యోతి):

అర్హులైన పేదలకు అండగా నిలుస్తూ అందోలు మండలంలో 602 మందికి కొత్తగా చేయూత పింఛన్లు మంజూరు చేయడంపై అందోల్ మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు మంత్రి దామోదర రాజనర్సింహకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నో రోజులుగా పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, కల్లుగీత, చేనేత కార్మికులకు ప్రభుత్వం అండగా నిలవడం హర్షణీయమని పేర్కొన్నారు.మంత్రి నాయకత్వంలో అందోల్ నియోజకవర్గంలో సంక్షేమం, అభివృద్ధి రెండు జోడెద్దుల్లా ముందుకు సాగుతున్నాయని అన్నారు. వేల కోట్ల రూపాయల నిధులతో నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు మంత్రి కృషి చేస్తున్నారని, ఆయన చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో ప్రజల్లో సంతోషం వ్యక్తమవుతోందని పేర్కొన్నారు.మొత్తం 602 మందిలో 436 మంది వితంతువులు, 86 మంది దివ్యాంగులు, 46 మంది ఒంటరి మహిళలు, 33 మంది కల్లుగీత కార్మికులు, ఒక చేనేత కార్మికుడు ఉన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహిపాల్, బాలయ్య, కృష్ణ, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్, మోహన్, దుర్గయ్య, కార్యదర్శి నాగరాజు, యువ నాయకులు బాల్‌రాజ్, ఈశ్వర్, రవి, ఈశ్వరయ్య, చందు తదితరులు పాల్గొన్నారు.



పింఛన్ భరోసా..

పేద కుటుంబాలకు కొండంత అండ!

- సంక్షేమ పథకాలతో సామాజిక భద్రత..
- అభివృద్ధి పనులతో అందోల్‌కు కొత్త రూపు
- 3,130 కుటుంబాలకు కొత్తగా చేయూత..
- విద్య, వైద్యం, పరిశ్రమల ఏర్పాటుపై మంత్రి ప్రత్యేక దృష్టి









అందోల్, నవంబర్ 16 (ప్రజాజ్యోతి):

ఆర్థిక ఇబ్బందులతో సతమతమయ్యే నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అండగా నిలుస్తున్నాయి. ముఖ్యంగా వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలకు చేయూత పింఛన్లు నెలవారీ ఆర్థిక భరోసా కల్పిస్తున్నాయి. అందోల్ నియోజకవర్గంలో తాజాగా 3,130 మందికి కొత్త పింఛన్లు మంజూరు కావడం సంక్షేమ పాలనలో మరో ముందడుగుగా నిలిచింది. జిల్లావ్యాప్తంగా 18,591 మందికి కొత్తగా పింఛన్లు అందనుండటంతో వేలాది నిరుపేద కుటుంబాల్లో ఆశలు చిగురిస్తున్నాయి.కేవలం పింఛన్ల పంపిణీకే పరిమితం కాకుండా పేదల జీవన ప్రమాణాలను పెంచడం, యువతకు ఉపాధి కల్పించడం, మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడం లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. సంగుపేట ఎక్స్‌రోడ్డులో జరిగిన చేయూత పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై పలు ప్రకటనలు చేశారు.

సంక్షేమానికి భరోసా.. పేదల సొంతింటి కల సాకారం దిశగా అడుగులు

నిరుపేదలకు సన్నబియ్యం, కొత్త రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లను అందిస్తున్నామని మంత్రి తెలిపారు. అందోల్ నియోజకవర్గానికి 4 వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా, ఇప్పటికే సుమారు వెయ్యి ఇండ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని తెలిపారు. మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, బ్యాంకు లింకేజీ రుణాలు అందిస్తూ స్వయం ఉపాధి దిశగా ప్రోత్సహిస్తున్నామన్నారు. హుమ్నాపూర్‌లో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో త్వరలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

విద్య, పరిశ్రమలతో స్థానికంగానే ఉపాధి



అందోల్ ప్రాంతాన్ని విద్యా కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ఫార్మసీ, న్యాయ కళాశాలల ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నామని మంత్రి ప్రకటించారు. నిర్మాణ పనులు పూర్తయిన నర్సింగ్ కళాశాలను వచ్చే నెలలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. యువత ఉద్యోగాల కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లకుండా స్థానికంగానే ఉపాధి అవకాశాలు కల్పించేందుకు 10 నుంచి 15 పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు.

సాగునీరు, పర్యాటక రంగంపైనా దృష్టి

సింగూరు, అందోల్ ప్రాంతాల్లో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయడంతో పాటు మెట్ట ప్రాంతాలకు సాగునీరు అందించేందుకు పెద్దారెడ్డిపేట ఎత్తిపోతల పథకాన్ని ముందుకు తీసుకెళ్లే ప్రయత్నాలు జరుగుతున్నాయని మంత్రి వెల్లడించారు. సంక్షేమం ద్వారా పేదలకు ఆర్థిక భద్రత, విద్య ద్వారా యువతకు భవిష్యత్తు, పరిశ్రమల ద్వారా ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ పాండు, ఆర్డీవో రమేష్ బాబు, జిల్లా, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, నూతన పింఛన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

టియుడబ్ల్యూజే హెచ్143 జాతీయ, రాష్ట్ర కౌన్సిలకు ఎంపికైన పటాన్ చెరు జర్నలిస్టులు..









పటాన్ చెరు(ప్రజాజ్యోతి)

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (హెచ్) -- 143 యూనియన్ జాతీయ కౌన్సిల్, రాష్ట్ర కౌన్సిల్‌కు ఇటీవల నిర్వహించిన ఎన్నికల్లో పటాన్ చెరు నియోజకవర్గానికి చెందిన పలువురు జర్నలిస్టులు వివిధ హోదాలకు ఎంపికయ్యారని యూనియన్ ఉమ్మడి మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.జాతీయ కౌన్సిల్ సభ్యులుగా సీనియర్ జర్నలిస్టులు ఆనంద్ కుమార్, ప్రమోద్ కుమార్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా సీనియర్ జర్నలిస్టులు వడ్ల శ్రీధర్, కొంక రాజ్ కిషోర్ బాబులు ఎంపికయ్యారని ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కౌన్సిల్ సభ్యులు జర్నలిస్టుల హక్కుల సాధనలో కీలక పాత్ర పోషించాలని సూచించారు.పటాన్ చెరు నియోజకవర్గ జర్నలిస్టులకు జాతీయ, రాష్ట్ర స్థాయిలో అవకాశం కల్పించడం పట్ల యూనియన్ పటాన్ చెరు నియోజకవర్గ అధ్యక్షులు రాఘవరెడ్డి, ప్రధాన కార్యదర్శి అంతారం మహేష్ గౌడ్, ఎజువీజీఖ అధ్యక్షులు శేఖర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ లు రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. నూతన సభ్యులకు శుభాభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కౌన్సిల్ సభ్యులు మాట్లాడుతూ.. తమపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తామని తెలిపారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. జర్నలిస్టులందరినీ ఐక్యంగా ముందుకు తీసుకెళ్తూ యూనియన్ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. తమ ఎంపికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు ప్రెస్ అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ గారికి, ప్రధాన కార్యదర్శి మారుతి సాగర్ లకు,టెంజు రాష్ట్ర అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి ల కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

హత్నూర తహసిల్దార్ కు వినతిపత్రం అందజేత

అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి

డీజేఫ్ మండల అధ్యక్షుడు మద్దెల పోచన్న

హత్నూర 16నవంబర్ (ప్రజాజ్యోతి)

అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ ప్రభుత్వం నివాస స్థలాలు మంజూరు చేయాలని దళిత జర్నలిస్టుల ఫోరం (డీజేఫ్) హత్నూర మండల కమిటీ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా సోమవారం హత్నూర తహసీల్దార్ పర్వీన్ షేక్ కి (డీజేఫ్) అధ్యక్షుడు మద్దెల పోచన్న వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా హత్నూర మండలంలో జర్నలిస్టులుగా పనిచేస్తూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తున్నామని ఆమె దృష్టికి తీసుకెళ్లడం జరిగింది.ఇప్పటివరకు ప్రభుత్వపరంగా ఎలాంటి ప్రయోజనాలు పొందలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశారు.ఆర్థిక ఇబ్బందులతో జీవనం సాగిస్తున్న జర్నలిస్టులను ప్రభుత్వం నిరుపేదలుగా గుర్తించి,సంక్షేమ పథకాల నిబంధనల ప్రకారం అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ నివాస స్థలాలు కేటాయించాలని తాసిల్దార్ ని కోరారు. ప్రభుత్వం తమ విజ్ఞప్తిని సానుకూలంగా పరిశీలించి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీజేఫ్ మండల గౌరవ అధ్యక్షుడు మీనం పల్లి కిషన్ రావు,జిల్లా కార్యదర్శి ముక్కగల్ల యాదన్న, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ వరిగుంతం శంకర్, ప్రధాన కార్యదర్శి పరమేషుల కృష్ణ, సంఘం సభ్యులు శ్రీధర్ గల్ల,బేగరి పద్మారావు,పాతూరి నగేష్, మామిడి పల్లి రమేష్ గౌడ్ ,బాన్సువాడ శ్రీధర్ గౌడ్,తంగడిపల్లి నవీన్ గౌడ్,కోల విష్ణు,ఉప్పరి మహేష్ తదితరులు పాల్గొన్నారు.



పండుగ వాతావరణంలో నూతన చేయూత పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ

- సంక్షేమం నిరంతర ప్రక్రియ చేయూత పింఛన్లతో వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, కల్లుగీత, చేనేత కార్మికులకు ఆర్థిక భరోసా విద్య, వైద్యం, సామాజిక భద్రతకు ప్రజా ప్రభుత్వం పెద్దపీట

రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ











సంగారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి:-

సమాజంలోని ప్రతి కుటుంబానికి సామాజిక భద్రత కల్పించడం, నాణ్యమైన విద్య, మెరుగైన వైద్య సేవలు అందించడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను పెంపొందించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సామాజిక భద్రత కల్పించాలనే సంకల్పంతో ప్రభుత్వం చేయూత పింఛన్లను మంజూరు చేస్తోందని తెలిపారు.సోమవారం సంగారెడ్డి ఎక్స్‌రోడ్‌లోని పీఎస్‌ఆర్ గార్డెన్స్‌లో నిర్వహించిన సంగారెడ్డి నియోజకవర్గ స్థాయి నూతన చేయూత పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీలతో పాటు కంది, కొండాపూర్, సదాశివపేట, సంగారెడ్డి మండలాలకు చెందిన నూతన పింఛన్ లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా 4.50 లక్షల చేయూత పింఛన్లను ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. సంగారెడ్డి జిల్లాలో 18,591 నూతన పింఛన్లు మంజూరు కాగా, సంగారెడ్డి నియోజకవర్గంలో 3,917 మందికి పింఛన్లు మంజూరైనట్లు వెల్లడించారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, కల్లుగీత, చేనేత కార్మికులకు చేయూత పింఛన్లు ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు గౌరవప్రదమైన జీవనానికి అండగా నిలుస్తాయని పేర్కొన్నారు. నూతనంగా పింఛన్లు మంజూరైన లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో ఈ నెల 19వ తేదీన పింఛన్ నగదు జమ చేయనున్నట్లు తెలిపారు.ప్రజాస్వామ్యం మరింత బలోపేతం కావాలన్నా, సమాజంలో జవాబుదారీతనం పెరగాలన్నా ప్రతి పౌరుడికి విద్య ఎంతో అవసరమని మంత్రి అన్నారు. సంగారెడ్డి వైద్య కళాశాలకు 18 పీజీ సీట్లు మంజూరయ్యాయని, సంగారెడ్డి, అందోల్ ప్రాంతాల్లో నర్సింగ్ కళాశాలలను ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లాలోని ప్రజలకు అవసరమైన వైద్య చికిత్సల్లో 90 శాతం వరకు జిల్లా పరిధిలోనే అందుబాటులోకి తీసుకురావాలన్నది ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఏ ఒక్క పౌరుడూ వైద్య, సామాజిక భద్రత విషయంలో అభద్రతకు గురికాకుండా అవసరమైన సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

మహిళా సాధికారతకు విద్యే పునాదనీ,

మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి స్వయం సమృద్ధి దిశగా ఎదగాలని మంత్రి పిలుపునిచ్చారు. ఆడపిల్లలకు ఉన్నత విద్యతో పాటు నైపుణ్య ఆధారిత విద్యను అందించాలని, పోటీ ప్రపంచంలో ఆత్మవిశ్వాసంతో రాణించేలా వారిని తీర్చిదిద్దాలని తల్లిదండ్రులకు సూచించారు. సమానత్వ భావనతో మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగేందుకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని తెలిపారు.అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తున్నామని మంత్రి తెలిపారు. జిల్లాలో ప్రతి నియోజకవర్గానికి సుమారు 5 వేల ఇళ్లను కేటాయించినట్లు వెల్లడించారు. అద్దె ఇళ్లలో నివసిస్తున్న పేద కుటుంబాల సొంతింటి కలను సాకారం చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, శాసనసభ్యులు చింతా ప్రభాకర్, టీజీఐఐసీ మాజీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, సంగారెడ్డి, సదాశివపేట మున్సిపల్ చైర్‌పర్సన్లు కూన వనిత, అంజమ్మ, అదనపు కలెక్టర్ పాండు, ఆర్డీవో రాజేందర్, డీఆర్‌డీఏ ఏపీడీ సూర్యారావు, సంగారెడ్డి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, సదాశివపేట మున్సిపల్ కమిషనర్, ఆయా మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు, గ్రామ సర్పంచులు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, నూతన పింఛన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

చేయూత పెన్షన్ల మంజూరీ పత్రాల స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ

- చేసిన ఎంపీ.సురేష్ కుమార్ షెట్కార్

- మాజీ మంత్రివర్యులు జహీరాబాద్ ఇంచార్జ్ డా॥ఏ.చంద్రశేఖర్

జహీరాబాద్, నవంబర్ 16(ప్రజా జ్యోతి న్యూస్)

నియోజకవర్గంలోని పస్తపూర్ లో గల ఎస్ వి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన జహీరాబాద్ మండలానికి పట్టణానికి కొత్తగా మంజూరైన నూతన పెన్షన్ పత్రాలను మరియు స్మార్ట్ రేషన్ కార్డులను మాజీ మంత్రివర్యులు జహీరాబాద్ ఇంచార్జ్ డా॥ఏ.చంద్రశేఖర్ లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజల సంక్షేమం, పేదల అభ్యున్నతే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు, వృద్ధులకు, వితంతువులకు, దివ్యాంగులకు అండగా నిలవాలనే ఉద్దేశంతో అర్హులైన వారికి నూతన పింఛన్లు మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. పింఛన్ అనేది కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదని, వృద్ధాప్యంలో ఉన్నవారికి, జీవనోపాధికి ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేద లకు ప్రభుత్వం కల్పిస్తున్న ఆర్థిక భరోసా అని అన్నారు. ప్రతి నెలా అందే పింఛన్ ద్వారా లబ్దిదారులు తమ నిత్యావ సర అవసరాలను తీర్చుకోవడంతో పాటు గౌరవప్రదమైన జీవితాన్ని



కొనసాగించేందుకు తోడ్పాటు లభిస్తుందని పేర్కొన్నారు. అభి వృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లుగా భావిస్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వం లోని ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు



అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ ఛైర్మెన్ గిరిధర్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ రామ లింగారెడ్డి, మునిసిపల్ ఛైర్మెన్ యూనుస్, వైస్ చైర్మన్, పట్టణ ఽ మండలాల అధ్యక్షులు, మహిళ కాంగ్రెస్ అధ్యక్షులు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

భీమ్ ఆర్మీ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో జాతీయ జర్నలిస్టుల దినోత్సవం

- భీమ్ ఆర్మీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సిద్ధూ రావణ్



జహీరాబాద్, నవంబర్ 16(ప్రజా జ్యోతి న్యూస్)

జాతీయ జర్నలిస్టుల దినోత్సవం సందర్భంగా భీమ్ ఆర్మీ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో జహీరాబాద్ పట్టణంలోని భీమ్ ఆర్మీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సిద్ధూ రావణ్ చేతుల మీదుగా జ్ఞాపిక మరియు ప్రశంసా పత్రం శాలువా వేసి ఘనంగా పాత్రికేయ మిత్రులను సన్మా నించారు. ఈ సందర్భంగా పలువురు పాత్రికేయ మిత్రులు మాట్లాడుతూ... ఎల్లప్పుడూ ప్రజలకు పాలకపర్గానికి సారధిగా ఉంటూ ప్రజా సమస్యలపై కలంతో పోరాడే మా జర్నలిస్టులను గుర్తించి మమ్మల్ని ఈ విధంగా సన్మానించడం అనేది చాలా అరుదు అలాంటిది భీమ్‌ఆర్మీ రాష్ట్ర అధ్యక్షులు సిద్ధూ రావన్ గుర్తించి సన్మానించినందుకు వారికి ఈ సందర్భంగా ధన్యవాదా లు తెలియజే స్తున్నాము అన్నారు. తదుపరి కార్యక్రమాన్ని ఉద్దేశించి భీమ్



ఆర్మీ రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ సమాజంలో అట్టడుగులో ఉన్న అన్ని వర్గాలను కలుపు కొని సామాజిక చైతన్యంతో అహర్నిశలు పోరాడుటకు భీమ్ ఆర్మీ సిద్ధంగా ఉంటుంది అని సమాజంలో మంచి చేసే ప్రతి వారి పక్షాన భీమ్‌ఆర్మీ ఉంటుంది అదేవిధంగా బలహీనుల గొంతుకై వారి తరపున మాట్లాడే అక్షర సైనికులు అందరిని గుర్తించి సన్మా నించడం నా బాధ్యతగా భావిస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ పరిసర ప్రాంత మండలం లోని అందరూ విలేకరులు ఈ ఆత్మీయ సన్మానంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడమే కాకుండా వారి సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో ధనుంజయ్, భీమ్ ఆర్మీ టౌన్ ప్రెసిడెంట్ అలీ, నరసింహులు, బాలరాజు, రాచన్న అనంతరం బలరాం అలీ అల్లిపూర్ విలేజ్ ప్రెసిడెంట్, మహేష్ అరుణ్ రఫీ కయ్యుం, విజయ్ అనంతరం రాములు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

చేయాత పెన్షన్లు అందుకున్న వితంతువులు, దివ్యాంగులు. కాల్లు గీతకార్మికులు , ఒంటరి మహిళల

ప్రజా జ్యోతి నవంబర్ 16

వట్టిపల్లి మండల్ కేరూర్.గ్రామంలోలి ఎన్నోరోజులనుండి ఎదిరి చూసిన అర్హులైన లబ్ధిదారులకు నేడు చేయాత పెన్షన్ రూ. 2016/- మంజూరి పత్రం ను రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి వర్యులూ గౌ. శ్రీ దామోదర్ రాజ నర్సింహ గారి చేతుల మీదుగా తీసుకోవడం జరిగింది. ఈ పథకం సమాజంలోని బలహీన వర్గాలకు, పేదలకు, ఆర్థిక , సామాజిక భద్రత కల్పిస్తుంది. కేరూర్ గ్రామంలో 15 వితంతువులు , 3 దివ్యాంగులు, 2 వంటరి మహిళలు, 9 కల్లు గీతకార్మికులు మొత్తం 29 మంది మంజూరు పత్రాలు తీసుకున్నందుకు మంత్రి గారికి కృతజ్ఞతలు అందజేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ కార్తీక్ గౌడ్ , జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు వినయ్ గౌడ్ , గ్రామా అధ్యక్షుడు కృష్ణ గౌడ్ ,గ్రామ కార్యదర్శి వంశీ గౌడ్ ,ఉప సర్పంచ్ రాములు వార్డు సభ్యులు పాపయ్య, చంద్రయ్య, కవిత ,వడ్ల మల్లేశం మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయం

- ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్

- సంక్షేమ పథకాలతో పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా

- మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ యూనుస్

- పాస్తాపూర్ లో నూతన చేయూత పెన్షన్ల పంపిణీ.. లబ్ధిదారులకు పెన్షన్లు అందజేసిన ఎంపీ







జహీరాబాద్, నవంబర్ 16(ప్రజా జ్యోతి న్యూస్)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం, సామాజిక భద్రత, పేద మరియు బలహీన వర్గాల ఆర్థిక అభ్యున్నతిని లక్ష్యంగా చేసుకొని అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో భాగంగా నూతనంగా మంజూరైన చేయూత పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని పస్తాపూర్ లోని ఎస్వీ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్ ముఖ్య అతిథిగా హాజరై, జహీరాబాద్ మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ యూనుస్ తో కలిసి నూతనంగా పెన్షన్లు మంజూరైన లబ్ధిదారులకు పెన్షన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. రాష్ట్రంలోని పేదలు, రైతులు, మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు, నిరుద్యోగ యువతతో పాటు అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీల ద్వారా ప్రజలకు వివిధ రూపాల్లో ప్రయోజనాలు అందుతున్నా యని వివరించారు. మహా లక్ష్మి పథకం ద్వారా మహిళ లకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం, అర్హులకు రూ.500కే గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి పథకం ద్వారా నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రైతు భరోసా ద్వారా రైతులకు పెట్టుబడి సాయం, ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా సొంత ఇల్లు లేని నిరుపేదలకు గృహ నిర్మాణ సాయం, చేయూత పథకం ద్వారా అర్హులైన వృద్ధులు, దివ్యాంగులు, ఇతర లబ్ధిదారులకు సామాజిక భద్రత పెన్షన్లు అందిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు వైద్య చికిత్సలో ఆర్థిక భరోసా కల్పించడం, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా నిరుపేద కుటుంబాల్లోని ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక సహాయం అందించడం వంటి కార్యక్రమాలు ప్రజలకు ఎంతో ఉపయోగపడు తున్నాయని అన్నారు. రైతుల సంక్షేమం, మహిళా సాధికారత, పేదల గృహ నిర్మాణం, విద్య, వైద్య రంగాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత నిస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరాలనే లక్ష్యంతో ప్రజాప్రతినిధులు, అధికారు లు సమన్వయంతో పనిచేయాలని ఎంపీ సూచించారు. ముఖ్యంగా వృద్ధాప్యంలో ఉన్నవారికి, దివ్యాంగులకు, ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు పెన్షన్లు ఎంతో అండగా నిలుస్తాయని, నూత నంగా పెన్షన్లు పొందుతున్న లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియ జేశారు. మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ యూనుస్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా పాలన కొనసాగిస్తోందని తెలిపారు. సమాజంలోని అన్ని వర్గాలకు సమాన ప్రాధాన్యతనిస్తూ, పేద కుటుంబాల జీవితాల్లో ఆర్థిక భరోసా కల్పించేందుకు వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని అన్నారు. చేయూత పెన్షన్లు వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు తదితర అర్హులైన లబ్ధిదారులకు ఎంతో ఉపయోగ కరంగా ఉంటాయని, ప్రతి నెలా అందే పెన్షన్ వారి రోజువారీ అవసరాలను తీర్చుకోవడాని కి, ఇతరులపై ఆధారపడ కుండా ఆత్మగౌరవం తో జీవించడానికి తోడ్పడు తుందని వివ రించారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ ఆర్థిక సహాయం పేద కుటుంబాలకు ఎంతో ఊరటనిస్తుందని పేర్కొన్నారు. కేవలం జహీరాబాద్ పట్టణంలోని ఈ నూతన పెన్షన్ల ద్వారా నెలకి 25 లక్షల ఆదాయం ప్రభుత్వం లబ్ధిదారులకు అందిస్తుంది. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ ఆరోగ్యశ్రీ, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాల ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరి చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. సంక్షేమ పథకాల అమలుతో మహిళలకు ఆర్థిక, సామాజిక భద్రత పెరగడంతో పాటు రైతులకు పెట్టుబడి సాయం, నిరుపేదలకు గృహ వసతి, పేద కుటుంబాలకు వైద్య భరోసా లభిస్తోందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని, నూతనంగా చేయూత పెన్షన్లు పొందు తున్న లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కొత్తగా పెన్షన్లు మంజూరైన వారందరికీ హృదయపూర్వక శుభా కాంక్షలు తెలియజేస్తూ, వారు ఆరోగ్యంగా, సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్ చేతుల మీదుగా నూతనంగా చేయూత పెన్షన్లు మంజూరైన లబ్ధిదారులకు పెన్షన్లను అందజేశారు. పెన్షన్లు అందుకున్న లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రాధాన్య తను ప్రజలకు వివరించడంతో పాటు, అర్హులైన నిరుపేద లకు ప్రభుత్వ సహాయం అందించడంలో ప్రజాప్రతి నిధుల బాధ్యతను మరోసారి చాటిచెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ డాక్రీశ్రీ ఏ. చంద్రశేఖర్, తెలంగాణ రాష్ట్ర సెట్విన్ చైర్మన్ ఎన్. గిరిధర్ రెడ్డి, మాజీ టిజిఐడిసి చైర్మన్ తన్వీర్, ఆత్మ కమిటీ చైర్మన్ రామలింగ రెడ్డి, సిడిసి చైర్మన్ ముబీన్, మున్సిపల్ వైస్ చైర్మన్, మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతి నిధులు, అధికారులు, నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు చేయూత పింఛన్లు.. యువ నాయకుడు ఆరుగొండ అరవింద్ హర్షం

బిజిలీపూర్ గ్రామ లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ..

- మంత్రి దామోదర రాజనర్సింహకు ప్రత్యేక కృతజ్ఞతలు



వట్పల్లి, నవంబర్ 16, (ప్రజా జ్యోతి):

గ్రామంలోని అర్హులైన పేదలకు చేయూత పింఛన్లు మంజూరు కావడం పట్ల కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ఆరుగొండ అరవింద్ హర్షం వ్యక్తం చేశారు. సంగుపేటలోని లక్ష్మీదేవి గార్డెన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ స్వయంగా లబ్ధిదారులకు చేయూత పింఛన్ మంజూరు పత్రాలను అందజేయడం సంతోషకరమన్నారు. అర్హులైన వృద్ధులు, దివ్యాంగులు, ఇతర లబ్ధిదారులకు ప్రభుత్వం అందిస్తున్న పింఛన్లు వారి జీవనానికి ఆర్థిక భరోసాగా నిలుస్తాయని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి అర్హులకు సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తున్న మంత్రి దామోదర రాజనర్సింహకు బిజిలీపూర్ గ్రామ ప్రజల తరపున, లబ్ధిదారుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులోనూ గ్రామ అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి మంత్రి సహకారం కోసం తమ వంతు కృషి చేస్తామని, మంత్రి సహకారం గ్రామ ప్రజలకు పట్ల ఎల్లవేళలా కొనసాగుతుందని ఆకాంక్షించారు.

జెమ్లా తండాలో భవానీ మాత ఆలయ వార్షికోత్సవం ఘనంగా

- సంప్రదాయ ఆచారాలతో భక్తిశ్రద్ధల మధ్య వేడుకలు..

పాల్గొన్న గిరిజన భక్తులు

కల్హేర్, నవంబర్ 16, ప్రజాజ్యోతి:

కల్హేర్ మండల పరిధిలోని జెమ్లా తండాలో భవానీ మాత ఆలయ వార్షికోత్సవాన్ని గిరిజన సంప్రదాయాలు, ఆచార వ్యవహారాల నడుమ భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో, భక్తిపారవశ్యంతో అమ్మవారి ఆలయం చుట్టూ ప్రత్యేక ఊరేగింపు నిర్వహించారు. అమ్మవారి నామస్మరణతో తండా ప్రాంగణం మార్మోగింది.

గిరిజన సమాజానికి ప్రకృతి ఆరాధన,

దైవభక్తి, పూర్వీకుల సంప్రదాయాలు ఎంతో ప్రాధాన్యత కలిగి ఉన్నాయి. తరతరాలుగా వస్తున్న ఆచారాలు, పండుగలు, జాతరలు గిరిజనుల జీవన విధానంలో అంతర్భాగంగా కొనసాగుతున్నాయి. ప్రకృతిని దైవస్వరూపంగా భావిస్తూ, గ్రామదేవతలను ఆరాధించడం వారి సంస్కృతి, ఆధ్యాత్మిక విశ్వాసాలకు ప్రతీకగా నిలుస్తోంది. ఇలాంటి వార్షికోత్సవాలు గిరిజనుల ఐక్యతను, సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి.ఈ వేడుకల్లో స్థానిక ప్రజలు, గిరిజన సోదరులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని భవానీ మాతను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తి, సంప్రదాయం, సోదరభావం కలగలిసిన ఈ ఉత్సవం తండాలో ఆధ్యాత్మిక సందడిని నింపింది.





చే యాతపెన్షన్ అందుకున్న వితంతువులు దివ్యాంగులు కల్లుగీత కార్మికులు ఒంటరి మహిళలు

గొర్రెకల్ సర్పంచ్ తిరుపతి లింగారెడ్డి పత్రాలు పంపిణీ

మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రత్యేక కృతజ్ఞతలు

ప్రజా జ్యోతి నవంబర్ 15

సంగారెడ్డి జిల్లా వట్టిపల్లి మండలశీకాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో భాగంగా సంగుపేట లక్ష్మీదేవి ఫంక్షన్ హాల్ లో లబ్ధిదారులకు చేయూత పింఛన్ మరియు ఒంటరి మహిళలకు దివ్యాంగులకు పింఛన్లు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహ సార్ గారు పార్టీలకు అతీతంగా అర్హులైనటువంటి లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో గొర్రెకల్ సర్పంచ్‌లితిరుపతి లింగారెడ్డి గారులిమరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.



ఘనంగా అంబేద్కర్ చరిత్ర పై వ్యాసరచన పోటీలు

జహీరాబాద్, నవంబర్ 16(ప్రజా జ్యోతి న్యూస్)

నియోజకవర్గ రంజోల్ గ్రామం మండలం జహీరాబాద్, జిల్లా సంగారెడ్డిలోని టీజీ డబ్ల్యూ ఆర్ ఎస్ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల మరియు కళాశాల లో సోమవారం డా.బి.ఆర్. అంబేద్కర్ గారి చరిత్రపై





వ్యాస రచన పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డి.ఎస్మలప్ప – అడ్వకేట్, జహీరాబాద్, టిఎస్ సెక్రటరీ, మాల మహానాడు టిఎస్ విద్యార్థినులను అభినందించారు. అంబేద్కర్ గారు రాసిన రాజ్యాంగం వల్లనే ఈ రోజు మనకు చదువు, హక్కులు, గౌరవం దక్కాయని, విద్యార్థినులు చదువులో ముందుండి, అంబేద్కర్ ఆశయా లను ముందుకు తీసుకుపోవాలని ఎస్మలప్ప పిలుపునిచ్చారు. వ్యాసరచన పోటీలలో పాల్గొన్న విద్యార్థినులందరూ అద్భుతంగా మాట్లాడి, అంబేద్కర్ జీవితచరిత్ర, రాజ్యాంగం గురించి అద్భుతమైన ప్రసంగాలు చేశారు. అందరినీ ప్రిన్సిపాల్, స్టాఫ్, విద్యార్థినులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, స్టాఫ్, విద్యార్థినులు పాల్గొన్నారు.

5 వేల మందికి నూతన చేయూత పెన్షన్లు

- అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి

కల్హేర్, నవంబర్ 16, ప్రజాజ్యోతి:



నారాయణఖేడ్ నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 5 వేల మందికి నూతన చేయూత పెన్షన్లు అందజేస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి తెలిపారు. సోమవారం కల్హేర్ మండలంలోని మార్థి గ్రామంలో నిర్వహించిన పెన్షన్ల పంపిణీ సభలో ఆయన మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు అర్హులైన ఒంటరి మహిళలు, వితంతువులు, దివ్యాంగులు, వృద్ధులకు నూతన పెన్షన్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. అదేవిధంగా త్వరలో రైతులకు రైతు భరోసా పథకం కింద ఆర్థిక సహాయం అందించనున్నట్లు తెలిపారు. వచ్చే వేసవిలో ఎల్‌నినో ప్రభావంతో వాతావరణ పరిస్థితులు మారే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యవసాయ అధికారుల సూచనల మేరకు ఆరుతడి పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని, నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించుకోవాలని కోరారు. తక్కువ నీటితో ఎక్కువ దిగుబడి సాధించే పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో. వినోద్ పాటిల్ .మార్థి గ్రామ సర్పంచ్ వై. విజయలక్ష్మి, రవీందర్ రెడ్డి, కల్హేర్ సర్పంచ్ కోడి గంగారాం, ఉపసర్పంచ్ పెరుమాళ్ల మహేష్,. పలు గ్రామాలకు చెందిన సర్పంచులు ఉప సర్పంచ్లు.కాంగ్రెస్ సీనియర్ నాయకులు వై. నరసింహ, పి. వెంకటరెడ్డి. వై. జితేందర్ రెడ్డి. అనిల్ కుమార్. వై సంగారెడ్డి.మండల స్థాయి అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

